**బైబిలు యొక్క గొప్ప బోధలు**

# సంఘము క్రీస్తు రాజ్యమేనా?

క్రొత్త నిబంధనలో రమారమి 48 శాతం యేసు జీవితాన్ని గూర్చి చర్చించగా, 52 శాతం యేసు జీవితం సృజించిన – సంఘాన్ని గూర్చి చర్చిస్తుంది. ఆయన పరిచర్య కాలంలో, యేసు పరలోక రాజ్యాన్ని గూర్చి ఎడతెగక మాట్లాడుతూ ఉండేవాడు (ఉదాహరణకు, మత్తయి 4:17 చూడు). పరలోక రాజ్యం స్థాపింపబడే ఒక దినాన్ని గూర్చి సూచించాడు, అలాగే ఆయన సంఘం స్థాపింపబడుతుందనే దినాన్ని సూచించాడు. ఆయన రెండు వ్యత్యాసమైన వాటిని సూచిస్తున్నాడా? లేక ఒకే వాస్తవాన్ని రెండు విధాలుగా సూచిస్తున్నాడా?

## ప్రవచనములోని సంఘము

యెషయా 2:2–4 "యెహోవా మందిర పర్వతాన్ని" గూర్చి మాట్లాడుతుంది. ప్రవచనములోని సంఘము యొక్క రూపచిత్రమిది. యెషయా కాలంలో సంఘం ఉనికిలో ఉండనేరదు. ప్రవచనం ప్రకారం, "అంత్య దినములలో" యెహోవా మందిరం కట్టబడుతుంది, సమస్త జనములు దానిలోనికి ప్రవేశిస్తారు. దేవుని మందిరము సంఘమే (1 తిమోతి 3:15).

"నేను నా సంఘమును కట్టుదును" అని ప్రభువైన యేసు అన్నారు (మత్తయి 16:18). సంఘము బాప్తిస్మమిచ్చు యోహాను దినములలో గాని, ప్రభువు ఈ మాటలు పలికిన దినాలలో గాని ఉనికిలోనికి రాలేదని సూచిస్తున్నాయి. మత్తయి 18:17లో సంఘము మరలా ప్రస్తావించబడింది. ప్రభువైన యేసు యొక్క ఆజ్ఞలు అది ఉనికిలోనికి వచ్చిన తరువాతనే జరిగించాలనుకో.

క్రొత్త నిబంధన వచ్చేవరకు క్రొత్త నిబంధన సంఘం ఉండనేరదు, క్రీస్తు మరణించే వరకు క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చి యుండేది కాదు (హెబ్రీ. 9:16, 17) గనుక, క్రీస్తు మరణమయ్యేవరకు సంఘము ఉనికిలోనికివచ్చే అవకాశమే లేదు.

యేసు మరణము, పునరుత్థానము, ఆరోహణం తరువాత, సంఘమును గూర్చి మనము అపొ. 2లో చదువుతాం. ఆ అధ్యాయాన్ని శ్రద్ధగా చదివినట్లయితే జరిగిన సందర్భాల ఫలితంగా అదే రోజున సంఘం స్థాపింపబడిందని, బయలుపరచుతోంది. ఆ దినాన తొలి సువార్త ప్రసంగం చేయబడింది. రక్షింపబడడానికి ఏమి చేయాలో

జనులు చెప్పబడ్డారు (అపో. 2:38). ఆ దినమున యించుమించు మూడువేల మంది చేర్చబడ్డారు (41 వ.), తదనంతరం, అనుదినం రక్షింపబడుతున్నవారు సంఘంతో చేర్చబడుతున్నారు (47 వ.).

దీని తరువాత, సంఘము యికను ఎన్నడు ప్రవచన రూపంగా పలుకబడలేదు, కాని అది ఉనికిలో ఉన్నట్టే చెప్పబడింది. అది "అంత్యదినములలో" స్థాపించబడుతుందని యెషయా ప్రవచించాడు. పెంతెకొస్తు దినపు ప్రసంగంలో పేతురు, అక్కడ సంభవించిన కార్యాలు యోవేలు ప్రవచనపు నెరవేర్పుగా "అంత్య దినములయందు" సంభవించాయి (17 వ.). సంఘము అంత్య దినాల్లో స్థాపింపబడింది, మరియు మనమింకా "అంత్య దినాల్లోను," కాలం యొక్క కడపటి యుగంలోను జీవిస్తున్నాం. పైగా, యోవేలు ప్రకారం, దేవుని యిల్లు సమస్త దేశ జనులతో నింపబడుతుంది. పెంతెకొస్తు దినాన పేతురు మాట్లాడుతున్న యూదులకు ఆ వాగ్దానం చెందుతుందని ఆగక, "దూరస్థులందరికిని" అని సూచించాడు (39 వ.). సంఘమునందు సమస్త జనములు దేవునితో సమాధాన పరచబడతారు (ఎఫెసీ. 2:14-16).

## రాజ్యము యొక్క ప్రారంభోత్సవం

ఇప్పుడు మనం రాజ్యానికి సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను పరిశీలించుదాం.

1. రోమా రాజుల కాలం ఆ రాజ్యము స్థాపించబడునని దానియేలు 2:44లో మనం చదువుతాం.

2. ఆ రాజ్యము "సమీపంగా" ఉందని బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు (మత్తయి 3:2).

3. తన పరిచర్య కాలంలో, దేవుని రాజ్యము "సమీపమై యున్నది" అని ప్రభువు ప్రకటించాడు (మార్కు 1:15; మత్తయి 10:5-7; లూకా 10:9లను చూడు).

4. క్రీస్తు యొక్క పునరుత్థానం తరువాత, రాజ్యమును గూర్చి ఆయన శిష్యులు ఆయనను ప్రశ్నించారు. "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు" అని ఆయన వాగ్దానం చేశాడు (అపో. 1:8). ఇది ఆయన ముందుగా చేసిన మరియొక వాగ్దానాన్ని మనకు గుర్తు చేస్తుంది. "ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను" (మార్కు 9:1).

5. అపో. 2కు, ఆత్మ దిగివచ్చిన దినానికి మనం తిరిగి తేబడ్డాం. వారు ఆత్మను పొందినప్పుడు అపొస్తలుల మీదికి శక్తి రావాలి (అపో. 1:8). తన అపొస్తలుల యొక్క జీవిత కాలంలోనే రాజ్యం రావలసియుంది. పైగా, అది బలముతో రావాలి (మార్కు 9:1). గనుక, అపో. 2లో దాఖలు చేయబడినట్టు, రాజ్యము పెంతెకొస్తు దినాన వచ్చింది. దేవుని రాజ్య స్థాపనను గూర్చి గతంలోని ప్రవచనాల ఆవశ్యకతలన్నీ ఆ దినమున జరిగిన సంగతులతో పూర్తి అయ్యాయి.

## సంఘము రాజ్యమేనా?

సంఘ ఆరంభానికి సంబంధించిన ప్రవచనాలన్నీ అపొ. 2లోని పెంతెకొస్తు దినాన శిఖరాగ్రానికి చేరుకున్నాయి. దేవుని రాజ్య స్థాపనకు సంబంధించిన ప్రవచనాల విషయంలో కూడా అదే సత్యమైయుంది. ఈ విధంగా మనం ఒక నిర్ణయానికి ఎదురయ్యాం. సాధ్యమయ్యే రెండింటిలో ఏదో యొక తీర్మానానికి రావలసినవారమై ఉన్నాం: ఆ దినాన రెండు సంస్థలైనా స్థాపింపబడియుండాలి, లేదా ఆ ప్రవచనాలన్నీ ఒకే సంస్థను సూచించేవైనా అయ్యుండాలి. ఈ క్రింద సాక్ష్యాధారాలను ఆలోచన చేద్దాం.

మొదట, అటు సంఘము, యిటు రాజ్యము అనేవి ఒకే జనముతో కూడి ఉన్నాయి. ప్రకటన 1:4-6లో, ఆసియాలోని ఏడు సంఘాలతో యోహాను మాట్లాడాడు. వారు రాజ్యమైయున్నట్టు అతడు ఏడు సంఘాలకు తెలియజేశాడు.

తదుపరి, హెబ్రీ. 12 చూద్దాం. ఆ పత్రికను చదివే జనులు సంఘానికి వచ్చారని 23వ వచనం అంటుంది. 28వ వచనంలో – వారు నిశ్చలమైన రాజ్యాన్ని పొందారని అంటుంది.

ప్రభువైన యేసు సంఘానికి శిరస్సుగాను, రాజ్యానికి రాజుగాను ఉన్నట్టు ముందుగానే చూచాం. ఏదియెలాగున్నా, ఆయనకు ఒకే శరీరమున్నట్టు మనం చెప్పబడ్డాం (ఎఫెసీ. 4:4), గనుక అవి రెండును ఒక్కటే అయ్యుండాలి. లేకుంటే రెండు శరీరాలు ఉండవలసియుంటుంది.

ఆయన బల్ల ఆయన రాజ్యములో ఉంటుందని ప్రభువు ముందుగా సూచించాడు (లూకా 22:29, 30). ఆయన స్థాపించిన ప్రత్యేకమైన రాత్రి భోజనము-సంఘములో ఉన్న తన శిష్యులు చేశారు (అపొ. 20:7; 1 కొరింథీ. 11). సంఘమే రాజ్యమని యిది మరల చూపుతుంది.

సంఘానికి, దేవుని కుటుంబానికి (1 పేతురు 2:6; 4:17; 1 తిమోతి 3:15), పేతురు రాసినప్పుడు, వారు తిరిగి జన్మించినట్టు (1 పేతురు 1:23) ఆ యింటిలోని జనులకు తెలియజేశాడు. యోహాను 3:3 రాజ్య ప్రవేశానికి తిరిగి జన్మించాలని సూచించింది. రాజ్యంలో ప్రవేశించడానికి అనుసరింపవలసిన విధానమే, సంఘ సభ్యులును అనుసరించవలసిన విధానమైయుంది. దీన్ని ముందుకు తీసికొని వెళ్లితే, ఒకడు రక్షింపబడినప్పుడు అతడు సంఘంతో చేర్చబడతాడు (అపొ. 2:47). ప్రతి పాపియు రక్షించబడాలంటే, నమ్మి బాప్తిస్మం పొందాలి (మార్కు 16:16). సంఘము రాజ్యము ఒక్కటే అయ్యున్నందున, నమ్మి, బాప్తిస్మం పొందడమనేవి నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించడానికి సమానంగా ఉన్నాయి (యోహాను 3:5).

## ముగింపు

సంఘమే రాజ్యం, "సంఘము" అనే పదం లోకంనుండి అది వేరన్న విషయాన్ని నొక్కి చెప్తుతుంది. "రాజ్యము" అనేది బయటికి పిలువబడిన వారితో, లోకంనుండి బయటికి పిలువబడినవారితో అది కూడియుంది. వీరే దాని పౌరులు, మరియు వీరు మాత్రమే ఆ పౌరత్వము యొక్క ఆధిక్యతలు, దీవెనలు అనుభవించువారై ఉంటారు.